దరఖాస్తుల వెల్లువ

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో సంక్షేమ పథకాల కోసం అర్హులందరూ దరఖాస్తు చేసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో మంగళవారం అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. అన్ని మండలాల పరిధిలోని అన్ని గ్రామాలలో అధికారులు ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. అందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని 10, 20 వార్డులలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డితో కలిసి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే పలువురు నేతలు, అధికారులు పర్యవేక్షించారు. అర్హులందరూ దరఖాస్తుచేసుకోవాలని కోరారు. కొన్ని చోట్ల దరఖాస్తులు కొరత ఏర్పడడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారు.



పటాన్‌చెరు: ఫాంలు అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి



చిట్కుల్ గ్రామంలో మహిళ నుంచి దరఖాస్తు స్వీకరిస్తున్న అధికారులు, నాయకులు



జిన్నారం(పటాన్‌చెరు): సోలక్‌పల్లిలో దరఖాస్తు తీసుకుంటున్న ఎంపీపీ రవీందర్‌గౌడ్, తదితరులు



సంగారెడ్డి మండలం పసల్వాదిలో డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం



జిన్నారం(పటాన్‌చెరు): బొంతపల్లిలో దరఖాస్తు పత్రాల కోసం క్యూలో నిల్చున్న మహిళలు



సదాశివపేట 11వ వార్డులో మాట్లాడుతున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నిర్మలారెడ్డి



జహీరాబాద్ టౌన్: దరఖాస్తుల కొరతపై వినతి పత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు



వట్‌పల్లి(అందోల్): బిజిలీపూర్‌లో దరఖాస్తు తీసుకుంటున్న కాంగ్రెస్ నేత రమేశ్‌జోషి



జహీరాబాద్ టౌన్: కౌంటర్‌లో పేరుకుపోయిన దరఖాస్తులు



కోహీర్ మండలం పైడిగుమ్మల్ గ్రామంలో...



రామచంద్రాపురం(పటాన్‌చెరు): దరఖాస్తు తీసుకుంటున్న పీడీ శ్రీనివాస్



ఝరాసంగం(జహీరాబాద్): బిడెకన్నెలో ..

క్లుప్తంగా

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న కార్మిక నాయకులు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): ప్రజా సమస్యల పరిష్కరించడంలో తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం బెల్ కాలనీలోని పెద్దమ్మ ఆలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా బెల్ అధికార కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికులకు ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు అశోక్, కుమార్, సంతోష్, స్వామి, ఆనందం పాల్గొన్నారు.

5న శివాజీ విగ్రహ ఆవిష్కరణ



దానంపల్లి వద్ద ఏర్పాటు చేసిన శివాజీ విగ్రహం

జోగిపేట(అందోల్): అందోలు మండలం దానంపల్లి గ్రామ బస్టాప్ వద్ద ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ విగ్రహాన్ని 5న మల్లయ్యగిరి, దేగల మడి ఆశ్రమ పీఠాధిపతి డాక్టర్ బసవ లింగ అవధూత ప్రారంభిస్తారని నిర్వాహకులు తెలిపారు. ఉదయం 11.30 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి హిందూ వాదులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

లయన్స్‌క్లబ్‌లలో సేవలు విస్తరించాలి

ఇంటర్నేషనల్ డైరెక్టర్ డా.బాబూరావు



ఇంటర్నేషనల్ డైరెక్టర్‌ను కలిసిన లయన్స్‌క్లబ్ నాయకులు

జోగిపేట(అందోల్): గ్రామీణ ప్రాంత లైన్స్‌క్లబ్‌ల పరిధిలో సేవా కార్యక్రమాలను విస్తరించాలని లయన్స్‌క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఘట్టమనేని బాబూరావు సూచించారు. మంగళవారం మాజీ లయన్స్‌క్లబ్ గవర్నర్ డాక్టర్ ఎస్.రవీందర్‌గౌడ్, జిల్లా క్లబ్ సెక్రటరీ డాక్టర్ అనంతరెడ్డి, ఎస్.జగన్మోహన్‌రెడ్డి, జిల్లా పర్సన్ ఇన్‌చార్జి రాంబాబు బృందం హైద్రాబాద్‌లోని ఆయన స్వగృహంలో కలిశారు. ఈ సందర్భంగా బాబూరావు క్లబ్ నిర్వాహణపై పలు సూచనలు చేశారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన



పోస్టర్లను ప్రదర్శిస్తున్న సర్పంచ్ తదితరులు

కోహీర్(జహీరాబాద్): మండలంలోని కొత్తూరు(డి) గ్రామంలో సర్పంచ్ పూలమ్మ, డాక్టర్ నవీన్ కుమార్, సూపర్ వైజర్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు వికసిత్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించారు. మంగళవారం ఆయుష్మాన్ భారత్ ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలపై ప్రజలకు వీడియోను ప్రదర్శించారు. కరపత్రాలను పంచి పోస్టర్లను ప్రదర్శించారు.

బగలాముఖీ ఆలయంలో విశేష పూజలు



శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో కొలువైన బగలాముఖీ శక్తిపీఠంలో మంగళవారం విశేష పూజలు నిర్వహించారు. బగలాముఖీ ఉపాసకుడు, వేద పండితుడు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు.

సేవ చేసేందుకే రాజకీయాల్లోకి..

శాస్త్రవేత్త ఎల్లారెడ్డి

జహీరాబాద్: ప్రజలకు సేవలందించేందుకే ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తున్నట్లు కామారెడ్డి జిల్లాకు చెందిన శాస్త్రవేత్త, సామాజిక వేత్త పైడి ఎల్లారెడ్డి చెప్పారు. సోమవారం రాత్రి జహీరాబాద్‌లో జరిగిన సమావేశంలో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ తాను విదేశాల్లో ఉండి స్థానికంగా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నానన్నారు. ప్రధానమంత్రి మోదీ దేశానికి అందిస్తున్న సేవలు ఎనలేనివన్నారు. ఆయన స్ఫూర్తితో తాను రాజకీల్లోకి వచ్చి ఉన్నతమైన సేవలను అందించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో సామాజిక సేవకులు ఎస్.విఠల్‌రెడ్డి పాల్గొన్నారు.

గీతం అధ్యాపకులకు పరిశోధనా ప్రాజెక్టులు

పటాన్‌చెరు టౌన్: కేంద్ర ప్రభుత్వ శాస్త్ర, సాంకేతిక పరిశోధనా మండలి(సెర్బ్), బ్రిటిష్ కౌన్సిల్ నుంచి గీతం అధ్యాపకులు ప్రతిష్మాత్మక పరిశోధనా ప్రాజెక్టులను పొందినట్టు మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. గణితశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ మోతహర్ రెజాకు ఒక పరిశోధన కోసం రూ.19.54 లక్షలు సెర్బ్ మంజూరు చేసినట్టు తెలిపారు. అలాగే మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జెసింగ్‌కు మరో పరిశోధనా ప్రాజెక్టు కోసం రూ.42.28 లక్షల గ్రాంటును బ్రిటిష్ కౌన్సిల్ మంజూరు చేసిందని పేర్కొన్నారు. బయోటెక్నాలజీ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ సీతారాం హరిహర్, డాక్టర్ హరినాథ్‌కు మరో రెండు ప్రాజెక్టులు వచ్చాయని తెలిపారు.

పిల్లలు చదువుకు దూరం కాకూడదు

ఎంఈవో అంజయ్య

సదాశివపేట రూరల్(సంగారెడ్డి): 14 ఏళ్ల పిల్లలందరూ బడిలోనే ఉండాలని, చదువుకు దూరం కాకూడదని మండల విద్యాధికారి దండు అంజయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని తిమ్మనగూడం, మార్కండేయనగర్ ప్రభుత్వ పాఠశాలను ఆయన సందర్శించారు. మార్కండేయనగర్ కాలనీ సమీపంలో ఇటుకల బట్టీలో పనిచేస్తున్న కార్మికుల పిల్లలు బడికి వెళ్లడంలేదని గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు వెళ్లి మాట్లాడారు. బడికి పంపాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విశ్వనాథం, పుష్పలత, సీఆర్పీలు రాజేశ్వర్, నాగేశ్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



జోగిపేటలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

జోగిపేట(అందోల్): జోగిపేటలో తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల 2024 క్యాలెండర్‌ను అందోల్ తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మనోహర్ ప్రసాద్ ఆవిష్కరించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు వెంకటేశం, మండల బాధ్యులు కోశాధికారి శంకరప్ప, అసోసియేట్ అధ్యక్షుడు రాంరెడ్డి, వైస్ ప్రసిడెంట్ రాధాకృష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శాంతినికేతన్ పాఠశాల ఆధ్వర్యంలో..

సదాశివపేట(సంగారెడ్డి): శాంతనికేతన్ పాఠశాల ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం పాఠశాల ఆవరణలో ఎంఈఓ దండు అంజయ్య అవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పిల్లోడి విశ్వనాథం, ప్రైవేట్ పాఠశాలల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాలిపటేల్ ప్రభు, హెచ్‌ఎం అరవిందశ్రీ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ సేవా సమితి ..

సంగారెడ్డి టౌన్: తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి నూతన సంవత్సర క్యాలెండర్‌ను హైదరాబాద్ లో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు సుభాస్ రామనాత్, జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ బాబు మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంగారెడ్డి అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొండాపూర్ జగన్, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యుడు దుర్గ ప్రసాద్, యాదగిరి, అఖిల్ నాయక్, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

8న సర్వసభ్య సమావేశం

కంగ్టి(నారాయణఖేడ్): ఎంపీపీ అధ్యక్షురాలు సంగీత వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం 8న నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ముజఫరొద్దీన్ తెలిపారు. స్థానిక ఎంపీపీ సమావేశ మందిరంలో నిర్వహించే ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు సకాలంలో రావాలని, మండల స్థాయి అధికారులు అభివృద్ధి నివేదికలు సమర్పించాలని ఎంపీడీఓ ఆదేశించారు.

శబరిమలకు అయ్యప్ప మాలధారులు

జోగిపేట(అందోల్): జోగిపేటకు చెందిన పలువురు అయ్యప్ప మాలధారులు తమ దీక్షను పూర్తిచేసుకుని శబరిమలకు బయలుదేరారు. హౌసింగ్‌బోర్డు వద్ద గల ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో 27 మంది అయ్యప్ప స్వాములకు గురుస్వాములు దేవర శెట్టి సంతోష్‌కుమార్, అనంతరాజ్, కిరణ్, రామకృష్ణ ఇరుముడిలను కట్టారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మాజీ కౌన్సిలర్ పి.గోపాల్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఎస్ఐ అరుణ్‌కుమార్, ఏఎస్ఐ అంజయ్య పూజలు నిర్వహించారు.

ఎలకుర్తిలో ఉచిత వైద్యశిబిరం

టేక్మాల్(మెదక్): మండలంలోని ఎలకుర్తి గ్రామంలో బుధవారం ఎంఎస్‌ఆర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు సర్పంచ్ శ్వేతరెడ్డి మంగళవారం తెలిపారు. వైద్య శిబిరంలో సాధారణ వైద్య పరీక్షలు, స్త్రీల వైద్య విభాగం, చెవి, ముక్కు, గొంతు వంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ల్యాబ్ టెస్టులు, మందులు ఉచితంగా ఇవ్వడంతో పాటు అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్‌లు చేస్తారన్నారు.

టెన్త్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి అవసరం

సమీక్ష సమావేశంలో ఎంఈఓ శంకర్

కంగ్టి(నారాయణఖేడ్): పదోతరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల విద్యాధికారి శంకర్ సూచించారు. మంగళవారం ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. టెన్త్ విద్యార్థుల రివిజన్‌పై రివ్యూ నిర్వహించారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థులకు చతుర్విధ ప్రక్రియలు, చదవడం, రాయడం లాంటి నైపుణ్యాలు నేర్పాలని సూచించారు. ఉన్నతిలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. సదరం క్యాంప్‌లో జారీ చేసిన సర్టిఫికేట్ ఐఆర్‌ఈపీ రవి, ఎంఈఓ శంకర్ విద్యార్థినికి అందజేశారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు విఠల్‌నాయక్, విఠల్‌రెడ్డి, రహీమొద్దిన్, కిఫాయత్‌అలీ, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు కొనసాగించాలి

మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

సంగారెడ్డి: అందోల్ నియోజకవర్గంలో తమ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులను కొనసాగించాలని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ డిమాండ్ చేశారు. మంగళవారం సంగారెడ్డిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ రోడ్లు, డ్రైనేజీలు, సీసీరోడ్లు, ఇతర అభివృద్ధి పనుల కోసం సుమారు రూ.90కోట్లు మంజూరయ్యాయన్నారు. అందులో కొన్ని పనులు టెండరు దశలో ఉండగా, కొన్ని ప్రారంభమయ్యాయని చెప్పారు. ఆ పనులను ఆపాలని కాంగ్రెస్ ప్రభుత్వం సంబంధితశాఖ అధికారులను ఆదేశించినట్లు తెలిసిందని వాపోయారు. మంత్రి దామోదర రాజనర్సింహ అందోల్ నియోజకవర్గానికి అదనపు నిధులు తెచ్చి మరింత అభివృద్ధి చేయాలని కోరారు. సమావేశంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అక్కమ్మ చెరువు వాగు కబ్జా..



అక్కమ్మ చెరువు వాగును పరిశీలిస్తున్న కార్యదర్శి లక్ష్మీకాంత్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి

జిన్నారం(పటాన్‌చెరు): అక్కమ్మ చెరువు వాగును ఓ పరిశ్రమ యాజమాన్యం కబ్జా చేస్తోందని, అధికారులు తగిన చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరారు. మండల కేంద్రమైన జిన్నారం పరిధిలోని కొచ్చెరువు నుంచి అక్కమ్మ చెరువులోకి వాగు ఉంది. మంగళవారం ఆ వాగును గోయల్ ఇండస్ట్రీ కంపెనీ అక్రమంగా కబ్జా చేస్తుండడంతో విషయం తెలిసిన పంచాయతీ కార్యదర్శి లక్ష్మీకాంత్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి అడ్డుకున్నారు. కబ్జాదారులపై తగిన చర్యలు తీసుకోవాలని శ్రీనివాస్‌రెడ్డి కోరారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేత పట్లూర్ తండా సీసీ జట్టు

జహీరాబాద్: మండలంలోని లచ్చానాయక్ తండాలో నిర్వహించిన జై సేవాలాల్ టెన్నిస్‌బాల్ టోర్నమెంట్‌లో పట్లూర్ తండా సీసీ జట్టు విజయం సాధించింది. మంగళవారం నిర్వహించిన ఫైనల్ పోటీల్లో విజయం సాధించి కప్‌ను, రూ.35వేల నగదును దక్కించుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తట్టు నారాయణ జట్టుకు కప్, పారితోషికం అందజేశారు. ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనన్నారు. రన్నర్‌గా నిలిచిన లచ్చానాయక్ తండా జట్టుకు రూ.20వేల నగదు, కప్‌ను అందజేశారు. కార్యక్రమంలో ధన్‌సింగ్, జగదీశ్వర్, తారాసింగ్, విజయ్ రాథోడ్, జగన్నాథం, శ్రీనివాస్, రమేశ్‌బాబు, సాయి, నకుల్ చవార్, రమేశ్, బన్ను పాల్గొన్నారు.



విజేత జట్టుకు కప్‌ను అందజేస్తున్న నారాయణ

ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడిగా సిద్ధిఖ్

సంగారెడ్డి: తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంగారెడ్డి జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షుడుగా సీనియర్ జర్నలిస్ట్ మహమ్మద్ సిద్ధిఖ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను మంగళవారం జిల్లా జర్నలిస్టులు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సిద్ధిఖ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతానని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా జర్నలిస్టులు బాలాజీ, శ్రీనివాస్, శేకర్, దండు ప్రభు, మసూద్ తదితరులు ఉన్నారు.



సిద్ధిక్‌ను సన్మానిస్తున్న జర్నలిస్టులు

అయోధ్య రాముడి అక్షింతల ఊరేగింపు

అయోధ్యలో శ్రీరామాలయ ప్రారంభోత్సవంలో భాగంగా నిర్వహించనున్న ప్రాణ ప్రతిష్టకు సంబంధించిన అక్షింతలు జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన ఆలయాలకు చేరాయి. పట్టణాలు, గ్రామాలలో ఆ అక్షింతలను ఘనంగా ఊరేగించి ఆలయాలలో ఉంచుతున్నారు. అందులో భాగంగా మంగళవారం పాదయాత్రలు నిర్వహించి అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు.



నారాయణఖేడ్: అక్షింతలు తీసుకున్న వెంకటాపూర్ భక్తులు



సదాశివపేటలో అయోధ్య రాముడి అక్షింతలను ఊరేగిస్తున్న భక్తులు



జోగిపేటలో పాదయాత్ర నిర్వహిస్తున్న విశ్వహిందూ పరిషత్ నేత సుభాస్ చందర్